ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 10.07.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రస్తుతం మానవాళీ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఉగ్రవాదం , వాతావరణ మార్పు ప్రధానమైనవని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. దేశ వ్యాప్తంగా డెంగ్యూ వ్యాధిని అరికట్టే చర్యల సంసిద్ధతపై ఈరోజు ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా అధ్యక్షతన ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది.

3. నేర న్యాయ సంహిత 125 సెక్షన్ కింద ముస్లిం మహిళలకు భర్త నుంచి భరణం పొందే హక్కు ఉందని సుప్రీంకోర్టు ఈరోజు స్పష్టం చేసింది.

4. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ వార్షిక టర్నోవర్ లక్షా 50 వేల కోట్ల రూపాయలను దాటిందని సంస్థ తెలిపింది.

**PM-AUSTRIA VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు ఆస్ట్రియా ఛాన్సలర్ కార్ల్ నెహ మర్ తో వియన్నాలో పలు అంశాలపై చర్చలు జరిపారు. వాణిజ్యం , పెట్టుబడులు, శాస్త్ర సాంకేతిక అంశాలు , హరిత ఇంధనం, కృత్రిమ మేధ, అంకుర పరిశ్రమలు, పర్యావరణం, వాతావరణ మార్పులు, సాంస్కృతిక సహకారం, ప్రజల మధ్య సంబంధాలు మొదలైన అంశాలపై వారి మధ్య ద్వైపాక్షిక చర్చలు సాగాయి. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాల్లో ఉభయ దేశాల మధ్య సహకారానికి సంబంధించి కూడా చర్చలు జరిగాయి. మోదీ మాట్లాడుతూ ... ప్రస్తుతం మానవాళి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఉగ్రవాదం , వాతావరణ మార్పు ఉన్నాయని తెలిపారు. భారతదేశం ఆధ్వర్యంలో సాగుతున్న అంతర్జాతీయ సౌర కూటమి , విపత్తు నిర్వహణ , మౌలిక సదుపాయాల రంగం , జీవ ఇంధన వేదికలను పంచుకోవాలని ఆస్ట్రియా దేశాన్ని కోరినట్లు

ప్రధానమంత్రి వివరించారు. ఉభయుల మధ్య చర్చలు ఈరోజు ఫలవంతంగా జరిగాయని ,
పరస్పర సహకారాన్ని మరింత పట్టిష్ట పరుచుకోవడానికి వినూత్న అంశాలను ఈ చర్చల
సందర్భంగా గుర్తించామని మోదీ వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిన్న మాస్కో
పర్యటన ముగించుకొని ఈరోజు ఆస్ట్రియా రాజధాని వియన్నా చేరుకున్నారు. అక్కడ
ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఆ దేశంలో ఉన్న భారతీయులు కూడా ఆయనకు
హార్దిక స్వాగతం పలికారు. 40 సంవత్సరాల ఆస్ట్రియా చరిత్రలో భారతదేశ ప్రధానమంత్రి
తొలిసారిగా పర్యటించారని మా విలేకరి తెలియజేస్తున్నారు.

NSD

## PM-AUSTRIA BUSINESS MEET

మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఆస్ట్రియా ఛాన్సలర్ కార్ల్ నెహ మర్ ఈరోజు వియన్నాలోని
హాఫ్ బర్గ్ ప్యాలెస్ లో భారత, ఆస్ట్రియా దేశాల ప్రముఖ సిఈవోల సమావేశంలో ప్రసంగించారు.
మౌలిక సదుపాయాలు, పునరుత్పాధక ఇంధనం, హరితరంగాలు, వినూతన సాంకేతిక
పరిజ్ఞానం, అంకుర పరిశ్రమలు, ఆవిష్కకరణలు, మొదలైన రంగాల్లో ఉభయ దేశాల సంస్థలు
పెట్టుబడులు పెట్టేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని మోదీ ఈ సందర్భంగా అన్నారు.

NSD

**DENGUE:**

దేశ వ్యాప్తంగా డెంగ్యూ వ్యాధిని అరికట్టే చర్యల సంసిద్దతను సమీక్షించేందుకు కేంద్ర ఆరోగ్య
శాఖ మంత్రి జెపి నడ్డా ఈరోజు ఢిల్లీలో సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించారు.
అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... డెంగ్యూ వ్యాధి నిరోధం,
నియంత్రణ, నిర్వాహణకు పథకాలు రూపొందిస్తున్నామని, ఈ విషంయలో రాష్ట్రాలతో కలిసి
పనిచేస్తామని తెలిపారు. తమ మంత్రిత్వ శాఖ త్వరలో 24 గంటలు పనిచేసే డెంగ్యూ హెల్ప్
లైన్ ను ప్రారంభిస్తుందని, అలాగే రాష్ట్రాలు కూడా ఈ తరహా హెల్ప్ లైన్ ప్రారంభించాలని,
విద్యా, గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి, తదితర మంత్రిత్వ శాఖల సమన్వయంతో డెంగ్యూ

వ్యాధి కట్టడికి తగిన ప్రణాళిక రూపొందించేందుకు కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ సమావేశాలు నిర్వహిస్తుందని జెపి నడ్డా చెప్పారు.

**NSD**

**SC -MUSLIM WOMEN**

నేర న్యాయ సంహిత 125 సెక్షన్ కింద ముస్లిం మహిళలకు భర్త నుంచి భరణం పొందే హక్కు ఉందని సుప్రీంకోర్టు ఈరోజు స్పష్టం చేసింది. తన నుంచి విడాకులు పొందిన భార్యకు తాత్కాలిక భరణం ఇవ్వమని న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాన్ని సవాల్ చేస్తూ ఒక వ్యక్తి దాఖలు చేసిన అభ్యర్థనపై విచారణ జరిపిన న్యాయమూర్తులు బీవీ నాగరత్న , ఆగస్టీన్ జార్జ్ మసీ లతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. విడాకుల దరఖాస్తు అపరిష్కృతంగా ఉన్నప్పుడు ఆమె 2019 వివాహ హక్కుల రక్షణ చట్టం ప్రకారం న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చునని కూడా ధర్మాసనం రూలింగ్ ఇచ్చింది.

NSD

**ASHWANI-LOCO PILOTS**

లోకో పైలట్ల మన స్థైర్యం దెబ్బతీసే విధంగా ప్రతిపక్షం తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నదని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ విమర్శించారు. ఇటీవల లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీ రైల్వే స్టేషన్లో కొంతమంది లోకో పైలట్లను కలుసుకున్నామని, వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , రోజుకు 16 గంటలపాటు పనిచేయవలసి వస్తుందని వారన్నారని ఆరోపణలు చేసినట్టు రైల్వే మంత్రి తెలిపారు. ఆయన చేసిన ఆరోపణలపై రైల్వే మంత్రి వివరంగా సమాధానాలు ఇచ్చారు. లోకో పైలట్ల పని గంటలు , ట్రిప్పుల మధ్య వారికి తగిన విశ్రాంతి ఉండేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. లోకో పైలట్ల పని గంటలు నిర్దేశించిన మేరకే ఉంటున్నాయని , అత్యవసర సమయాల్లో మాత్రమే ట్రిప్పు వ్యవధి నిర్దిష్ట సమయం మేరకే కొనసాగుతున్నదని అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

NSD

## PREZ- DURAND TOURNAMENT

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు దురంద్ కప్ టోర్నమెంట్ ట్రోఫీలను ఆవిష్కరించారు. రాష్ట్రపతి భవన్ లో జరిగిన కార్యక్రమంలో ముర్ము దురంద్ కప్ తో పాటు రాష్ట్రపతి కప్, సిమ్లా ట్రోఫీ లను ఆవిష్కకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రపంచంలో ఫుట్ బాల్ అత్యంత ప్రాచుర్యం ఉన్న క్రీడా అని అన్నారు. నిపుణులైన క్రీడాకారులు ఫుట్ బాల్ ఆడుతుంటే క్రీడాకారులే కాకుండా వేలాదిగా క్రీడాభిమానులు అమితానందం పొందుతారని రాష్ట్రపతి అన్నారు. 2024 దురంద్ కప్ ఆడే క్రీడాకారులందరికి ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. ఓడినా, గెలిచినా పోటీ అన్నది ఆరోగ్యపరంగా సాగాలని అన్నారు. క్రీడా స్ఫూర్తితో, పట్టుదలతో ఆడాలని క్రీడాకారులకు సూచించారు.

NSD

**UP YOGI FLOOD**

ఉత్తరప్రదేశ్లో వరదల వల్ల భూములు కోతకు గురైన ప్రాంతాల్లో రైతులకు లీజు పద్ధతిలో భూమి కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈరోజు పిల్భిత్ , లక్కింపూర్ జిల్లాల్లో వరద ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించి సహాయ రక్షణ చర్యలను సమీక్షించారు. తరచూ వరదలు సంభవిస్తున్న దృష్ట్యా నదుల ప్రవాహాలను మళ్లించే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. రెండు జిల్లాల్లో వరద బాధితులతో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ సభ్యుడు , కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద్ కూడా ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

NSD

**KHADI:**

2023-24 ఆర్థిక సంవత్సరంలో ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ వార్షిక టర్నోవర్ లక్షా 50 వేల కోట్ల రూపాయలను దాటిందిని, ఇదే సంవత్సరం 10 లక్షల కొత్త ఉద్యోగావకాశాలు కల్పించినట్లు కెవిఐసి తెలిపింది. గత పదేళ్లలో ఉత్పత్తిలో 315 శాతానికి పైగా, విక్రయాలలో 4 వందల శాతం పెరుగుదలను నమోదు చేసినట్లు సంస్థ ఛైర్మన్ మనోజ్ కుమార్ తెలిపారు.

ఇదే సమయంలో కొత్త ఉపాధి అవకాశాలు 81 శాతం పెరిగాయన్నారు. గత సంవత్సరంలో 1 లక్ష 34 వేల కోట్ల రూపాయల మేరకు విక్రయాలు జరిగాయని చెప్పారు. కెవిఐసి 10 లక్షల 17 వేల కొత్త ఉద్యోగాలు కల్పించగా, అందులో అత్యధికంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ... ఆ ప్రాంతాలలోని వారికి ఉద్యోగాలిచ్చినట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని చేనేత కళాకారులు రూపొందించిన ఖాదీ గ్రామోద్యోగ ఉత్పత్తుల డిమాండ్ గణనీయంగా పెరుగుతోందని చెప్పారు.

**MSL**

**INDIA- FRANCE-UAE**

భారత- ఫ్రాన్స్-యూఏఈ దేశాల త్రైపాక్షిక సమావేశం ఈరోజు దృశ్యమాధ్యమం ద్వారా జరిగింది. మూడు దేశాల మధ్య ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలు, ఇంధనం, పర్యావరణం, సంస్కృతి, విద్య, ప్రజల మధ్య సంబంధాలు మొదలైన ప్రధాన అంశాల పైన చర్చ సాగింది. 2023 ఫిబ్రవరిలో మూడు దేశాల మధ్య ఏర్పరచుకున్న ప్రణాళిక ను అనుసరించి పరస్పర సహకారాన్ని పెంపొందించుకునే విషయంలో ఈ చర్చలు సాగాయి.

NSD

**CM-HIGHWAYS:**

తెలంగాణలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో సమీక్షించారు. ప్రాంతీయ వలయ రహదారి RRR, మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, విజయవాడ కారిడార్ లో భూ సేకరణ మొదలైన అంశాలపై ఆయన సమీక్ష జరిపారు. జిల్లా అధికారుల నుంచి సంబంధిత సమాచారాన్ని కోరారు. ఈనెలాఖరు లోగా సీనియర్ అధికారులకు పూర్తి సమాచారం అందించాలని ఆదేశించారు. ఉప్పల్ జంక్షన్ నుంచి మేడిపల్లి వరకు అతి పొడవైన రాష్ట్రంలోనే రెండవ అతి ఎత్తైన ఫ్లై ఓవర్ నిర్మాణంలో జాప్యం గురించి కూడా ఈ సమావేశంలో చర్చించారు.

**PN**

**TELANGANA - DR JITENDER NEW DGP**

తెలంగాణ కొత్త పోలీస్ డైరెక్టర్ జనరల్ గా సీనియర్ ఐపిఎస్ అధికారి డాక్టర్ జితేంద్ర నియమితులయ్యారు. ప్రస్తుతం హోం శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న జితేందర్ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత మొట్ట మొదటి డిజిపిగా జితేందర్ ను నియమించారు. ఇప్పటి వరకు డిజిగా ఉన్న రవిగుప్తా ను హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు.

NSD

**EVE IND VS ZIM T20**

హరారే స్పోర్ట్స్ క్లబ్ లో జరుగుతున్న 3వ టి20 మ్యాచ్ లో ప్రస్తుతం జింబాబ్వే ఆడుతున్నది. ఈ సాయంత్రం 4.30 గంటలకు ఆట ప్రారంభమైంది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 182 పరుగులు చేసింది.

NSD

**SANJIO EP-I 10.07.2024**

**EVE PM-AUSTRIA VISIT**

Prime Minister Narendra Modi today held talks with Austrian Chancellor Karl Nehammer in Vienna and discussed various dimensions of the bilateral relations. These include trade and investment, Science and Technology, green energy, AI, start-ups, environment and climate change, cultural cooperation and people to people ties. The leaders also exchanged views on regional and global issues of mutual interest. In a press statement after the meeting, Mr Modi said, they discussed the biggest challenges humanity is facing right now, including climate change and terrorism. He said, he has invited Austria, to join India's initiatives including International Solar Alliance, Collision for Disaster Resilient Infrastructure and Bio-fuel alliance.

The Prime Minister said, the shared belief in values such as democracy and rule of law are the strong foundations of India-Austria relations. He said, the relations are strengthened by mutual trust and

shared interests. Mr Modi said, he and Chancellor Nehmer had a very productive conversation today and they have identified new possibilities to further strengthen mutual cooperation. Mr Modi said, they have decided that the relationship will be given a strategic direction. Mr Modi said, they also discussed in detail all the ongoing conflicts in the world, including situation in Ukraine and West Asia. The Prime Minister retrieated that this is not the time for war. During the meeting the two leaders also stressed on the need for reform in the United Nations and other international organizations to make them contemporary and effective. Austrian
Chancellor Karl Nehammar said, it is impressive to look at India's success when it comes to infrastructure, digitalisation in society and developing infrastructure at an enormous pace.

Earlier in the day, Prime Minister Modi was accorded a ceremonial reception in Vienna. He reached Vienna from Moscow on the second leg of his two nation visit yesterday. He was given a warm welcome from members of the Indian community upon his arrival. Our correspondent reports that it is the first visit by an Indian Prime Minister to Austria in 41 years. During the visit, Mr Modi will call on Austrian President Alexander Van der Bellen. Mr Modi will also interact with members of the Indian community in Vienna.

**<><>DIWAKER/ANUPAM/1545**

**SANJIO EP-I 10.07.2024**

**PM-AUSTRIA BUSINESS MEET**

Prime Minister Narendra Modi and Austrian Chancellor Karl Nehammer today jointly addressed renowned Indian and Austrian CEOs at a round table business meeting in Hofburg Palace, Vienna. Mr Modi highlighted significant potential for collaboration between Indian and Austrian companies in various sectors including infrastructure, renewable energy, green sectors, new and emerging technologies, fintech, start-ups, innovation among others. He also invited Austrian companies to invest in India.

**<><>ANUPAM/1641**

**ASHWANI - LOCO PILOTS**

Railways Minister Ashwini Vaishnaw today accused the opposition of spreading misinformation and doing theatrics to demotivate loco pilots. Recently, Leader of Opposition in the Lok Sabha Rahul Gandhi had

reportedly met some loco pilots of Indian Railways at the New Delhi railway station and alleged that they are facing plights and are forced to work 16 hours a day. Without naming Mr. Gandhi, the Minister has given point wise rebuttals on his allegations saying duty hours of loco pilots are carefully monitored and rest is provided meticulously after trips. He added that their average duty hours are maintained within prescribed hours and it is less than eight hours in the month of June this year. Mr. Vaishnaw highlighted that only under exigencies, the trip duration exceeds the prescribed hours.

The Minister added that before 2014, cabs were in very bad shape but now they have been improved with ergonomic seats, and over seven thousand loco cabs are air conditioned. He also said new locomotives are manufactured with AC cabs. Talking about off-duty resting facilities for loco pilots, the Minister observed that the running rooms were in very bad shape before 2014. But now almost all running rooms are air conditioned. In many running rooms, foot massagers are also provided. Mr. Vaishnaw also informed about the recruitment and stated that in the past few years, major recruitment exercises were completed and 34 thousand running staff have been recruited. He further said that the recruitment process for 18 thousand running staff is currently in process. The Minister asserted that the attempt to demoralise railway families with fake news will fail.

**<><><> DIWAKER/1333**

**ANKIT DP-I 10.07.2024**

**(ADVICE: Last sentence has been removed from the story with 'SC-MUSLIM WOMEN' in Day-Pool.)**

**REV. SC-MUSLIM WOMEN**

The Supreme Court today said that a Muslim woman is entitled to maintenance from her husband under Section 125 of the Code of Criminal Procedure. The bench comprising Justices BV Nagarathna and Augustine George Masih dismissed a petition in the case, in which the man filed a plea against the direction to pay interim maintenance to his divorced wife under Section 125 CrPC. The bench also ruled that if, during the pendency of the application, the woman gets divorced, then she can take recourse to the (Protection of Rights on Marriage) 2019 Act. The bench said that the Muslim Women (Protection of Rights on Divorce) Act 1986 would not prevail over the secular law. The bench stated that the remedy under the 2019 Act is in addition to the remedy under Section 125 CrPC.

**PAYAL/NET/1306**

**SANJIO::DIVYA EP-I 10.07.2024**

**UP YOGI FLOOD**

Uttar Pradesh Government will grant lease of land to those formers who have lost their agriculture land due to erosion in flood affected areas. Chief Minister Yogi Adityanath today conducted aerial survey of the flood affected districts Pilibhit and Lakhimpur khiri and reviewed the rescue and relief operation. He said that time has come to channelise the current of rivers because they have become shallow. He met with the victims of flood in both districts. Union Minister and MP from Pilibhit Jitin Prasad also accompanied him. Aakashwani correspondent reports that Many villages in Pilibhit, Lakhimpur, Kushinagar, Balrampur, Shravasti and Gonda districts have been affected by floods due to widespread rainfall in river catchment areas and the release of dam water. Pilibhit and Lakhimpur districts are most affected and rail and road network has been damaged badly.

**<<<>>>SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/1622 HRS.**

**ANKIT DP-I 10.07.2024**

**INDIA-FRANCE-UAE**

The India-France-UAE Trilateral Focal Points meeting was held virtually today. The meeting discussed the progress in trilateral cooperation as per the Joint Roadmap agreed in February 2023. The areas of cooperation include the economy, infrastructure, innovation, energy, environment, culture, education, and people-to-people exchanges.

**<><><> DURGESH/1334**

**SANJIO DP-I 10.07.2024**

**PREZ- DURAND TOURNAMENT**

President Droupadi Murmu today unveiled the Trophies of the Durand Cup Tournament 2024 at a function held at Rashtrapati Bhavan. The Trophies unveiled include the Durand Cup, the President's Cup and Shimla Trophy. On the occasion, the President said that football is one of the most popular sports in the world. President Murmu added that when professional footballers play in front of thousands of fans, the excitement of the players and spectators increases manifold. The President extended her wishes to all the players participating in the Durand Cup Tournament 2024. President Murmu told players that whether they win or lose, there should be healthy competition in the game. The President expressed confidence that all

players will play with determination and spirit of sports. President Murmu also urged all football lovers to make efforts to raise the level of football in India.

**<><>RAHISUDDIEN/1729**

**SANJIO::DIVYA EP-I 10.07.2024**

**TELANGANA - DR JITENDER NEW DGP**

In Telangana, senior IPS officer Dr Jitender has been appointed as the new Director General of Police (DGP) of the state. Currently serving as the Principal Secretary of the Home Department, Dr Jitender is also holding the additional responsibilities as the Director General of Vigilance and Enforcement. State Chief Secretary Shanti Kumari has issued Government Orders to this effect. Jitender will be the first DGP appointed by the government since the Congress party came to power in the state. The current DGP of Telangana, Ravi Gupta, has been posted as Special Chief Secretary in the Home Department. <<<>>>

**M S Lakshmi, Hyderabad, Mail, 1655 HRS.**

**KHADI:**

Khadi and Village Industries Commission’s annual turnover crossed 1 lakh 50 thousand crore rupees during the last financial year 2023-24. The KVIC also generated over 10 lakh new jobs generated during the fiscal. KVIC Chairman Manoj Kumar informed in a release that the KVIC registered an increase of over 315 percent in production and 400 per cent in sales during the last 10 years. He also said new employment generation also witnessed an 81 per cent increase during the time. The commission registered sales to a tune of 1 lakh 34 thousand crores during the previous year. He further said, the efforts made by KVIC created 10 lakh 17 thousand new jobs, most of them in rural areas strengthening rural economy. He also said the demand for Khadi and village industry products made by rural artisans is increasing rapidly, mainly due to Prime Minister Narendra Modi’s interest in promoting khadi products. He said the Prime Minister’s 'Brand Shakti' has increased people's confidence in Khadi products. Stating that Khadi has become a 'new status symbol' of fashion for the youth, he said these figures are proof that the trust of the people of the country has increased in 'Make in India,' 'Vocal for Local,' and 'Swadeshi products.'

------MSL

**SHUKLA MP-II 10.07.2024**

**EVE IND VS ZIM T20**

In Cricket, Indian men's team were ________ for _______ in ________ overs against the host Zimbawe in the third T20 match at Harare Sports Club. Earlier, India won the toss and elected to bat first. The match started at 04:30 PM. Both teams have won one match each in the five match series. The Shubman Gill led young team India will try to win this match to gain the lead. In the previous match of the series, India registered a sounding 100 run victory over Zimbawe, with Abhishek Sharma's fabulous century at Harare. India managed to level up the series after they were defeated by the hosts in the first match by only 13 runs.

Meanwhile, the BCCI, along with Zimbabwe Cricket and Zimbabwe Tourism, organised a Wild Life Tour for the Indian Cricket Team and their families in Harare yesterday. BCCI also shared some glimpses from the tour on their social media.

**<<<>>> CB/1639**